# కోదాడ

కోదాడ - చిలుకూరు - మునగాల
నడిగూడెం - అనంతగిరి - మోతే

## కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

### ◆ సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నాగార్జున రెడ్డి

**మోతె, అక్టోబర్ 8 (ప్రభన్యూస్)** : కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తు, పేదలను విస్మరిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి విమర్శించారు. మంగళవారం మోతె మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండా రాములు, బానోతు లచ్చిరాం, షేక్ జహీనాభి అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ మోతె మండల 8వ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నా రని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పం దించి ఎలాంటి షరతులు లేకుండా రైతు లందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని గ్రామాల్లో పట్ట ణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తుంది ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామాల్లో పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు. మహాసభలో సిపిఎం నాయకులు మట్టి పెల్లి సైదులు, వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, గోపాల్ రెడ్డి, ఏసు, పోతయ్య, శ్రీను, సత్యనారాయణ, మల్లయ్య, భాస్కర్, లింగయ్య, అశోక్, స్వరాజ్యం, ఇందిరా, మాల్సుర్, శ్రీనివాస్, లింగయ్య, మల్లయ్య, పాల్గొన్నారు.

## పురుషోత్తమ్ రెడ్డికి నివాళి

**కోదాడ రూరల్, అక్టోబర్ 8 (ప్రభ న్యూస్)** : తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖామంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి కోదాడ మాజీ వైస్ ఎంపీపీ మందలపు శేషయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వెంట కోదాడ మున్సిపల్ కౌన్సిలర్ కర్రీ శివా సుబ్బారావు, చిలుకూరు మాజీ వైస్ ఎంపీపీ దొడ్డ సురేష్, సాయిబాబా, తూమాటి నాగిరెడ్డి, శ్రీనివాసరావు, కుక్కడపు నాగరాజు, తదితరులు ఉన్నారు. అనంతరం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని పరామర్శించారు.

**మోతె** : తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి మామ పురుషోత్తంరెడ్డి ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందినారు. మోతె మండల కేంద్రానికి చెందిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ గుండ్లపల్లి నాగేశ్వరావు మంత్రి, ఎమ్మెల్యేను హైదరాబాదులో కలిసి పరామర్శించి పురుషోత్తం రెడ్డి చిత్ర పటానికి ఘనంగా నివాళ్లు అర్పించారు. వారి వెంట సిరికొండ గ్రామ కాంగ్రెస్ నాయకులు దోసపాటి గిరి పాల్గొన్నారు.

**చిలుకూరు** : రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, నీ టిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి, ఎమ్మెల్యే పద్మావతి మామపురుషోత్తమ్ రెడ్డి ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందినారు. మంగళవారం చ మండలం కాంగ్రెస్ నాయకులు రేషన్ రేషన్ డీలర్లు, చిలుకూరు ప్రెస్ క్లబ్ సభ్యులు, హైద్రాబాద్లో మంత్రి, ఎమ్మెల్యేను కలిసి పరామర్శించి పురుషోత్తంరెడ్డి చిత్ర పటం వద్ద నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లం వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ శ్రీధర్, కే బ్రహ్మం,గోవిందా చారి రేషన్ డీలర్ల సంఘం నాయకులు సాగర్ల శివరావు, పూర్ణచందర్రావు కాంగ్రెస్ నాయకులు మంత్రి ప్రగడ సుధాకర్ రావు, నలబోలు శ్రీనివాస్ రెడ్డి,ఉపేందర్ విలాసకవి నిర్మల రాజు అమ్రూ నాయక్, కొవ్వూరు వెంకటేశ్వర్లు గంటం వీరనారాయణ పాల్గొన్నారు.


పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


నివాళులర్పిస్తున్న రేషన్ డీలర్ల సంఘం నాయకులు


పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాగేశ్వరరావు

## మహాయోధుడు డాక్టర్ బాలగోపాల్


నివాళులర్పిస్తున్న నాయకులు

**కోదాడ అక్టోబర్ 8 (ప్రభ న్యూస్)** : మానవహక్కుల మహాయోధుడు డాక్టర్ బాలాగోపాల్ వర్ధంతి సభను సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో పట్ట ణంలోని ఎమ్మెస్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మానవ హక్కుల మహా యోధుడు డాక్టర్ బాలాగోపాల్ అనంతపురంలో పుట్టినా తెలంగాణానే తన కార్యక్షేత్రాన్ని ఎన్నుకొని చివరిదాకా రెండు ప్రాంతాల ప్రజల హక్కుల కోసమే కాకుండా భారత దేశంలో ఎక్కడ ప్రజల హక్కులు ఉల్లాంగ హించబడుతుటున్నాయో ఆక్కడికి పర్యటించి కాశ్మీర్, కల్లోలలం వంటి పుస్తకాలను ప్రచురించాడు. కార్యక్రమంలో సభ్యులు రాయపూడి చిన్ని, కో-కన్వీనర్ బంగారు నాగమణి, పాకానాటి రాఘవా రెడ్డి, నారాయణ స్వామి, బడుగుల సైదులు, రాపర్తి రామనరసయ్య, మస్తాన్, మల్లయ్య, బద్దం అప్పిరెడ్డి, తోట కిరణ్,మురళి, ఉదయగిరి, వి నరసింహారావు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి చందర్ రావు, భిక్షం, వేణు, మల్ల య్య, సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు రావెళ్ల నరిసింహ్మాయ్య


నివాళులర్పిస్తున్న నాయకులు కాంగ్రెస్ నాయకులు

**కోదాడ అర్బన్, అక్టోబర్ 8 (ప్రభ న్యూస్)** : ప్రముఖులు రావెళ్ల సీతారామయ్య సోదరుడు రావెళ్ల నరసింహాయ్య మృతి బాధాకరమని మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. మంగళవారం మేళ్లచెరువు మండల పరిధిలోని రేవూరు గ్రామంలో నరసింహాయ్య ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నరసింహయ్య అందరికీ ఆదర్శంగా ఉండేవాడని వారి మృతి చాలా బాధాకరం ఉన్నారు. సోదరుడు రావెళ్ల సీతారామయ్యతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వారి వెంట రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్ పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు


పూజలో పాల్గొన్న భక్తులు

**కోదాడ రూరల్, అక్టోబర్ 8 (ప్రభ న్యూస్)** : రామలక్ష్మి పురం గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి సందర్భంగా నవదుర్గ కమిటీ సభ్యులు శాగం రెడ్డి కృష్ణారెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, అన్నం ప్రభాకర్ రెడ్డి , అన్నం మోహన్ రెడ్డి ,కొప్పుల సుబ్బారెడ్డి, కొప్పుల వెంకట్ రెడ్డి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దుర్గాదేవిని ఏర్పాటు చేయనైనది. ఈ సందర్భంగా దుర్గాదేవి పూజ కార్యక్రమం పూజా కార్యక్రమంలో కొప్పులశంబిరెడ్డి పెద్దకాపు, కొప్పుల సుభాష్ రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్, మాజీ సర్పంచ్ కొప్పుల శ్రీనివాసరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ రెడ్డి, కొప్పుల అంజిరెడ్డి కుటుంబ సమేతంగా పీటల మీద కూర్చొని అమ్మవారికి పూజ చేయనైనది. ఈ కార్యక్రమాన్ని ఎర్రవరం అయ్యగారు ఇనప కొద్దికల నరసింహమూర్తి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు జరుగుతున్నవి. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాపుగల్లులో ఉచిత పశువైద్య శిబిరం


మందులు పంపిణీ చేస్తున్న సభ్యులు

**కోదాడ రూరల్, అక్టోబర్ 8 (ప్రభ న్యూస్)** : కృత్రిమ గర్భాదరణ తో పశువుల్లో మంచి సంతాన ఉత్పత్తి జరగడం వలన పాడీ అభివృద్ధి చెందుతుందని జిల్లా పశు వైద్య అధికారి శ్రీనివాసరావు, డిసిసిబి మాజీ అధ్య క్షులు ముత్తవరపు పాండురంగారావు, తొండపు సతీష్, కాపుగల్లు పిఎసిహెచ్ చైర్మన్ నంబూరు సూర్యంలు అభిప్రాయపడ్డారు. మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో మంగళవారం పశు వైద్యశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గేదెలకు లింగ నిర్ధారణ వీర్యం మార్కెట్లో 670 రూపాయలు ఉండగా ప్రభు త్వం కేవలం 250 రూపాయలకు మాత్రమే అందిస్తుం దని ఈ వీర్యం పశువులలో వాడి కృత్రిమ గర్భధారణ చేయడం వలన 90శాతం ఆడ దూడలే పుడతాయ న్నారు. ఒకవేళ రెండుసార్లు తర్వాత ఎద విఫలం అయితే రైతుకు 500 రూపాయలు ఇస్తారని, పశువులకు మగ దూడ జన్మించినట్లైతే రైతుకు 500 రూపాయలు వాపస్ ఇస్తారని చెప్పారు. కార్యక్రమంలో ముత్తవరపు గిరి కాసాని రామారావు, రేవూరి వెంకటాచారి, నలుగురి రవి, చలసాని జగన్, ముత్తూట్ బాబురావు, నంబూరు లక్ష్మయ్య, డాక్టర్ పెంటయ్య, ప్రజా ప్రతి నిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
సమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 23.10.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 103942511876 | మారం సంధ్య | తండ్రి లవకుమార్ | 4-1, దామరచర్ల, నల్లగొండ, తెలంగాణ -508355 | 06/06/2024 | 207761.15 |
| జూబ్లీహిల్స్ | 103942511285 | పర్వత్ సుల్తానా | తండ్రి మహ్మద్ హఫీజుద్దీన్ | 4-4-18, ఇస్లాంపుర, నల్లగొండ, తెలంగాణ - 508001 | 26/04/2024 | 128076.64 |

**వేలం తేది : 23.10.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్